

నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

26 నవంబర్ 2025 పేజీలు : 08


- గత పాలకులు 20 ఏళ్లుగా సాగునీటి కాలువలను పట్టించుకోలేదు
- రైతు కూలీల కొరత అధిగమించాలంటే ఆధునిక వ్యవసాయ పద్ధతులు అలవర్చుకోవాలి
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రైతుల పొలాలు పరాధీనం కాకుండా కాపాడాం
- పీ4 విధానం ద్వారా విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి కృషి
- చంద్రశేఖరపురం వద్ద ఏర్పాటు కానున్నఇథనాల్ ఫ్యాక్టరీలు, బిర్లా వారి సిమెంట్ షీట్స్, సిమెంట్ పైపులు
- వ్యవసాయ కేంద్రగా ప్రసిద్ధి చెందిన కోవూరు.. ఇకపై పారిశ్రామిక కేంద్రగా మారనుంది




# రైతు బిడ్డలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

## రైతన్నా.. మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. రైతన్నా.. మీ కోసం 2వ రోజు కార్యక్రమంలో భాగంగా ఆమె బుచ్చిరెడ్డిపాళెం మండలం దామరమడుగు గ్రామంలో వరి పొలాల మధ్య ఏర్పాటు చేసిన వేదికపై ఆధునిక వ్యవసాయ విధానాలు, వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించారు. కోవూరు నియోజకవర్గాన్ని తానెంతో అభివృద్ధి చేశా.. చేయడానికి ఇంకేం లేదన్న మాజీ ఎమ్మెల్యే వాఖ్యలపై

>> 2లో..

# మురికికూపంలో సింగనపల్లి !

- గ్రామంలో తాండవిస్తున్న పారిశుధ్యం
- అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ
- సీజనల్ వ్యాధుల బారిన గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



2లో..

## సర్వేపల్లి ప్రజలకు అందుబాటులో

# వైద్య సౌకర్యాలు



2లో..

## జిల్లాలో పర్యాటకరంగ అభివృద్ధికి

# విస్తృత అవకాశాలు

- పర్యాటక ప్రదేశాలను శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు
- పర్యాటకులను ఆకర్షించేలా మౌలిక వసతుల కల్పన
- పర్యాటకరంగ అభివృద్ధితోనే జిల్లా అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్

వివరాలు 07లో



## ఆలయ పునర్నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన

# పూర్తి చేయాలి

నెల్లూరు నగరంలో ఎంతో విశిష్టత, చారిత్రక నేపథ్యం గల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి ఆనం అధికారులను ఆదేశించారు.

వివరాలు 8లో



# కూడు, గుడ్డ, నీడ తెలుగుదేశం నినాదం

- నాటి స్వర్గీయ ఎన్టీఆర్ వద్ద నుంచి నేటి యువనేత, మంత్రి లోకేష్ వరకు పేదోళ్ల
- సొంతింటి కల నెరవేర్చడమే టీడీపీ విధానం
- పక్కా ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా 2 లక్షల 50 వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాం
- ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పేదల సొంతింటి కల సాకారం చేస్తున్నాం
- పక్కా ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా 2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాం
- సొంత ఇళ్ళు , ఇంటి స్థలాలు లేని ప్రతి ఒక్కరు పీఎంఏవై సర్వేలో తమ పేర్లు నమోదు చేసుకోండి
- బుచ్చిరెడ్డిపాళెం పట్టణ పరిధిలో సొంత స్థలం ఉన్న 285 మందికి తొలి విడతగా పక్కా గృహాల లబ్ధిదారులగా ఎంపిక చేశాం
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజావసరాలు గుర్తించి పాలన చేసే పాలకుడని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో పక్కా ఇళ్ల నిర్మాణానికి ఎంపికైన లబ్ధిదారులకు ఆమె మంజూరు పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి.. పేదల సొంత ఇంటి కల నెరవేర్చే కార్యక్రమంలో పాల్గొనడం పట్ల సంతోషం ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. నాటి స్వర్గీయ నందమూరి తారక రామారావు నుంచి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి లోకేష్‌ల వరకు ప్రతి ఒక్కరికి కూడు, గుడ్డ, నీడ కల్పించడమే తెలుగుదేశం పార్టీ విధానమన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక హౌసింగ్ అధికారులతో నిర్వహించినన్ని సమీక్షా సమావేశాలు మరే శాఖ అధికారులతో నిర్వహించలేదన్నారు. తాను ఎన్నికల సందర్భంగా ఎక్కడికెళ్లినా నాడు ఎన్టీఆర్ హయాంలోనే.. చంద్రబాబు నాయుడు హయాంలోనే కట్టిన ఇళ్లనే చూశానన్నారు. పగుళ్లు బారిన పాత ఇళ్లను మరమ్మత్తులకు చూపించేందుకు ఈ సందర్భంగా కృషి చేస్తానన్నారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణ పరిధిలో సొంత స్థలం ఉన్న 285 మందికి తొలి విడతగా పక్కా గృహాల లబ్ధిదారులగా ఎంపిక చేశామని, పక్కా ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా 2 లక్షల 50 వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామన్నారు. సొంత ఇళ్ళు, ఇంటి స్థలాలు లేని ప్రతి ఒక్కరు పీఎంఏవై సర్వే లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఇళ్ళు లేదా ఇంటి స్థలాలు కావాల్సిన వారు కూడా సమీప సచివాలలయాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అన్ని మండలాల ఎంపీడీవోలు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఇళ్ళు లేదా ఇంటి స్థలాల నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. రాష్టంలో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల కారణంగా పేదలకు ఇంటి స్థలాల పంపిణిలో జాప్యం జరిగిందన్నారు. పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ళు లేదా ఇంటి స్థలం మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీనిచ్చారు. స్థానిక తహసీల్దారు అంబటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ డి.బాలకృష్ణ, హౌసింగ్ ఏఈ పెంచలయ్య, మున్సిపల్ చైర్మన్ మోర్ల సుప్రజ, వవ్వేరు బ్యాంకు చైర్మన్ విజయలక్ష్మి, మండల అధ్యక్షులు గుత్తా శీనయ్య, మాజీ మండల అధ్యక్షులు శేషయ్య, బత్తల హరికృష్ణ, వైస్ చైర్మన్లు, నగర పార్టీ కౌన్సిలర్లు, మండల క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# మురికికూపంలో సింగనపల్లి !

**గ్రామంలో తాండవిస్తున్న పారిశుధ్యం - అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ - సీజనల్ వ్యాధుల బారిన గ్రామస్తులు - పట్టించుకోని అధికారులు, పాలకులు**

అసలే దట్టమైన అటవీ ప్రాంతం. మండల కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో చిట్ట చివరి ప్రదేశంలో ఆ గ్రామం నెలకొని ఉంది. ఈ తరుణంలో అటు అధికారులు కానీ, ఇటు పాలకులు కానీ పట్టించుకోకపోవడంతో అభివృద్ధికి ఆమడదూరంలో ఉండి దర్శనమిస్తోంది. కనీసం గ్రామాన్ని సందర్శించి వారి సమస్యలను పట్టించుకోవడం కరువైంది. ఫలితంగా గ్రామంలో పారిశుద్ధ్యం తాండవించి సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. అదే మర్రిపాడు మండలంలోని సింగనపల్లి గ్రామం. ***వివరాల్లోకి వెళ్తే..***



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని మర్రిపాడు మండలం సింగనపల్లి గ్రామం పారిశుద్ధ్యంతో తాండవిస్తోంది. దీంతో గ్రామంలోని ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. గ్రామంలో ఎటు చూసినా అంతర్గత రహదారులపై వృధా నీరు పారుతూ దర్శనమిస్తోంది. ఇక డ్రైనేజీ విషయానికి వస్తే.. కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేసిన కాలువల్లో కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేసిన కాలువల్లో పూడికతీత లేక మరుగుతో నిండి దోమలకు క్రిమి కీటకాలకు నిలయంగా మారింది. దీంతో పాటుగా గ్రామంలోని సిమెంట్ రహదారులపై బట్టలు ఉతికేసిన నీరును పోస్తుండడంతో మరింతగా పారిశుద్ధ్యం ఏర్పడి మురికి కూపంగా తయారవుతోందని గ్రామస్తులు పెదవి విరుస్తున్నారు. ఒక్కసారి ఎవరైనా ఆ గ్రామాన్ని సందర్శిస్తే పారిశుద్ధ్యన్ని చూసి ఆశ్చర్యపోక తప్పదం లేదు. ప్రస్తుతకాలంలో గ్రామాన్ని ఎంతో సుందరంగా తీర్చుదిద్దుకునే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, సింగనపల్లి గ్రామం మాత్రం పారిశుద్ధ్యం తొలగించేందుకు కూడా ముందుకు రావడం లేదు. దీంతో ఆ గ్రామం మురికి కూపంలా తయారైంది. విశేషమేమిటంటే.. గ్రామంలోని నివాసాల వెంబడే పశువుల కొట్టాలు, పేడ దిబ్బలు ఉంటున్నాయి. దీంతో గ్రామంలో మరింతగా పారిశుధ్యనికి కారణం అవుతోంది. నిత్యం సీజనల్ వ్యాధులు సోకి బద్వేలు, ఉదయగిరి, ఆత్మకూరు, నెల్లూరు ప్రాంతాలకు వెళ్లి చికిత్సలు చేయించుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని గ్రామస్తులు వాపోతున్నారు. అందువలన ఇప్పటికైనా సంబంధిత అధికారులు నాయకులు పాలకులు పట్టించుకోని గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు పారిశుద్ధ్యన్ని తొలగించి పశువుల కొట్టాలను పేడదిబ్బలను గ్రామానికి చివరలో చేసే విధంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సర్వేపల్లి ప్రజలకు అందుబాటులో

# వైద్య సౌకర్యాలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి ప్రజలకు అందుబాటులో వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నామని, పొదలకూరులో డయాలసిస్ సెంటరు ఏర్పాటు చేశామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మనుబోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పిలవగానే పలికే సత్యకుమార్ యాదవ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండటం మనకు అదృష్టమన్నారు. సత్యకుమార్ యాదవ్‌తో మాకు అనేక ఏళ్ల అనుబంధం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే నేను కోరిన వెంటనే పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయించారన్నారు. ఐదు మండలాల ప్రజలు డయాలసిస్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. మనుబోలులో ప్రారంభించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 2020లో మంజూరైందన్నారు. నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం ఒక్క రూపాయి చెల్లించలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లు ఉన్నప్పటికీ బిల్లుల మంజూరుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. మా సూచనల మేరకు భవన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అప్పగించిన కాంట్రాక్టర్‌కు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రూ.1.93 కోట్లతో సీల్ కంపెనీ సర్వేపల్లి నియోజకవర్గంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన పరికరాలు అందిస్తోందన్నారు. కొన్ని పరికరాలు ఇప్పటికే అందుబాటులోకి రాగా మరికొన్ని రావల్సి ఉందన్నారు. ముత్తుకూరు మండలం బ్రహ్మదేవంలో 1.87 ఎకరాల భూమిలో రూ.20 కోట్లతో ఆస్పత్రి నిర్మించేందుకు ఆ కంపెనీ ముందుకొచ్చిందన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ముత్తుకూరు ప్రాంతంలో వేలాదిగా కార్మికులు వస్తున్నారన్నారు. అలాంటి ప్రాంతంలో ఆస్పత్రి ఎంతో ఉపయోగకరంగా మారుతుంది. వైద్యపరీక్షలతో పాటు సేవలు కూడా ఉచితంగా అందనున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# రైతు బిడ్డలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

*(మొదటి పేజీ తరువాయి)*

ఆమె స్పందిస్తూ, 20 ఏళ్లుగా పూడికతీతకు నోచుకోని సాగునీటి కాలువల దుస్థితిని ఆమె ప్రస్తావించారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సాగునీటి కాలువలలో పూడికలు తీసాక ఆయకట్టు మొదటి ఎకరా నుంచి చివరి ఎకరా వరకు ఆటంకం లేకుండా సాగునీరు పారుతున్న వైనంపై ఆమె వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రైతుల పొలాలు పరాధీనం కాకుండా కాపాడిన విషయాన్ని గుర్తు చేశారు. గత రబీ సీజన్‌లో రైతులకు గిట్టుబాటు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే ప్రభుత్వం హమాలీ కూలీలతో సహా రైతుల ఖాతాలలో డబ్బులు వేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. మారుతున్న కాలంతో పాటు ప్రజల ఆహార అలవాట్లు మారాయని మార్కెట్‌లో డిమాండ్ ఉండే పంటలనే రైతులు పండించాలని సూచించారు. పాడిరైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఆక్వా జోన్ పరిధిలోని రైతులకు యూనిట్ 1 రూపాయ 50 పైసలకే విద్యుత్ సరఫరా తదితర విషయాలను ఆమె రైతులకు వివరించారు. రైతులకు సాగు సంబంధిత సూచనలు, సలహాలు అందివ్వడంలో స్థానిక వ్యవసాయ అధికారిణి చూపుతున్న చొరవను ఆమె ప్రశంసించారు. రైతుల సంక్షేమం కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకాన్ని 2 విడతలుగా అమలు రైతులకు అండగా నిలిచామన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు చదువుకుంటున్న కారణంగా వ్యవసాయ రంగంలో కూలీల కొరత తప్పదని సాగుకు టెక్నాలజీ తోడైతే రైతులకు తిరుగుండదన్నారు. రైతు బిడ్డలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. పీ4 విధానం ద్వారా విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. త్వరలో కొడవలూరు మండలం చంద్రశేఖర పురం వద్ద ఏర్పాటు కానున్నఇథనాల్ ఫ్యాక్టరీలు, బిర్లా వారి సిమెంట్ షీట్స్, సిమెంట్ పైపుల కర్మాగారాల ద్వారా యువతకు ఉపాధి దొరకనుందన్నారు. రానున్న రోజులలో వ్యవసాయ కేంద్రగా ప్రసిద్ధి చెందిన కోవూరు ఇకపై పారిశ్రామిక కేంద్రగా మారనుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అగ్రికల్చరల్ ఏడి సునీత, బుచ్చి బ్యాంకు సొసైటీ చైర్మన్ శివరామకృష్ణ రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీహరి, బుచ్చిరెడ్డిపాలెం గ్రామీణ మండల అధ్యక్షుడు బెజవాడ జగదీష్, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణ రెడ్డి, బత్తల హరికృష్ణ, రైతు నాయకులు పెనక అమరనాథ్ రెడ్డి, కెవి శేషయ్య, వవ్వేరు బ్యాంక్ డైరెక్టర్ మాల్యాద్రి, కిసాన్ సంఘ నాయకులు పుండ్ల శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సోమశిలలో మంత్రి ఆనం చిత్రపటానికి పాలాభిషేకం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం సోమశిల హిల్ కాలనీ బస్టాండ్ ఒక కిలోమీటర్ దూరం ఉండడంతో, మత్స్యకారులు, గిరిజన కాలనీ, హిల్ కాలనీ ప్రజలు నడిచి వెళ్లి ఆత్మకూరు, నెల్లూరు, బద్వేలు, ఆర్టీసీ డిపో బస్సులు ఎక్కి వెళ్లడం ఇబ్బందిగా ఉంది కాలనీ ప్రజలు వినతిమేరకు సోమశిల గ్రామ మాజీ సర్పంచ్, అనంతసాగరం మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఉప్పల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మండల టీడీపీ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఉప్పలపాటి సునీత, మండల టీడీపీ అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డి సహకారంతో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆర్టీసీ అధికారులకు సోమశిల గాంధీ బొమ్మ వరకు బస్సు నడపాలని ఆదేశించారు. మంగళవారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దీర్ఘకాలిక పరిష్కారం చూపడంతో మాజీ సర్పంచ్, మండల టీడీపీ ఉపాధ్యక్షులు ఉప్పల విజయకుమార్, ఎన్డీఏ కూటమి నాయకులు ఆధ్వర్యంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సోమశిల గ్రామ సర్పంచ్ చలం శెట్టి పెంచలయ్య, సోమశిల గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఉప్పలపాటి శ్రీనివాసులు, మండల టీడీపీ మహిళా ఉపాధ్యక్షురాలు పొలపాటి సునీత, అనంతసాగరం మండలం మాజీ మండల పరిషత్ కోఆపరేషన్ సభ్యులు



షేక్ జిలాని, ఆంధ్రప్రదేశ్ వర్క్ చార్జ్ ఉపాధ్యక్షులు ఉప్పలపాటి రామయ్య, గ్రామ టీడీపీ ఉపాధ్యక్షులు జంజం నారాయణ, మండల యువత ఉపాధ్యక్షులు బత్తల నరేష్ యాదవ్, మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్, తెలుగుదేశం నాయకులు కొండ్రెడ్డి రామిరెడ్డి, చాట్ల పెంచలయ్య, కత్తి అనిల్, గుడిపాటి రవీంద్ర, సుంకర వెంకటసుబ్బయ్య, పెద్ద కాలేశా, కటారి పవన్ కళ్యాణ్, శానం బోయిన పెంచలయ్య, ఉప్పలపాటి జగదీష్, గనగళ్ళ సింహాద్రి, కోదండం, ఎర్ర సుబ్బారావు, జనసేన నాయకులు ఎం.కృష్ణ, ధోని, తదితరులు పాల్గొన్నారు.

# నగీషికి ఉడ్ సరఫరా చేసేలా చర్యలు : విశ్రాంత సీసీఎఫ్ జేఎస్ఎన్ మూర్తి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉదయగిరి చెక్కనగిషీ కేంద్రంలో కళాకారులు తయారు చేసే చెక్కనగిషీ వస్తువులకు సంబంధించిన ఉడ్ను సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు విశ్రాంత సీసీఎఫ్ జేఎస్ఎన్ మూర్తి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా ఆటవీ శాఖాధికారి మహబూబ్ బాషాతో కలిసి ఉదయగిరి పట్టణంలోని దిలావర్భాయివీధి చెక్కనగిషీ కేంద్రంలో కళాకారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వస్తువుల తయారీకి కర్ర ఎక్కడ నుంచి తెస్తున్నారు. కొరత ఏమైనా ఉందా. కర్ర తెప్పించేందుకు ఎంత ఖర్చవుతోంది. ప్రభుత్వం మీకు ఏ విధంగా సహాయం అందించాలి. తదితర విషయాలను కళాకారులను అడిగి తెలుసుక ఉన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కర్రతో బొమ్మలు, చెక్కనగీష్, ఇతరత్రా వస్తువులు తయారు చేస్తారన్నారు. కళాకారులకు వస్తువులు. తయారు చేసేందుకు తగినంత ఉడ్ సరఫరా లేక కళను వదిలేస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించిందన్నారు. వారికి తగిత సహాయ సహకారాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. అందులో భాగంగా అటవీ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు కళాకారులు తయారు చేసే కర్ర కొరత లేకుండా అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకొంటున్నామన్నారు. ఉదయగిరి చెక్కనగిషీ కేంద్రంలో పలు రకాల వస్తువుల తయారీకి కలిపి, వేప్ బిల్లనేరి, నెల్లి కర్రను అధికంగా ఉపయోగిస్తున్నారన్నారు. వాటిని రిజర్వు పారెస్టు తోపాటు రైతుల పొలాల నుంచి సేకరిస్తున్నారన్నారు. అటవీ ప్రాంతం నుంచి ఆయా చెట్ల కర్రను తరలిస్తే భవిష్యత్తులో ఆయా జాతులు అంతరించే ప్రమాదముందన్నారు. అలా కాకుండా కళాకారులు తయారు చేసే చెక్కనగిషీ వస్తువులకు సంబంధించి ఏడాదికి ఎంత కర్ర అవసరమవుతుందని తెలుసుకుని అందుకు అనుగుణంగా ఆటవీ శాఖ ద్వారా ఉడ్ బ్యాంకు ఏర్పాటు చేసి ఆయా జాతుల మొక్కలను పెంచి వారికి సరఫరా చేసేందుకు వివరాలు సేకరించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. అనంతరం కళాకారులు తయారు చేసిన చెక్కనగిషీ వస్తువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ డీఎస్వో శ్రీకాంత్ రెడ్డి, రెంజ్ అదికారి బీఎస్ కుమారరాజా, డీఆర్వో మురళి, ఎఫ్ఎస్వో చినవెంకటయ్య ఎస్టీవోలు వెంకటేశ్వర్లు, ప్రసాద్, కేంద్రం నిర్వాహకులు గౌసియాబేగం, కళాకారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్‌కు సహకరిస్తున్న వైద్యులకు సత్కారం

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రెక్టాస్ తల సేమియా రెడ్‌క్రాస్ సెంటర్లో చికిత్స పొందుతున్న చిన్నారులకు కావలి పట్టణంలోని ప్రముఖ వైద్యులు స్వచ్ఛందంగా



ముందుకొచ్చి ఉచితంగా సేవలు అందిస్తున్నారని కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. మంగళవారం తల సేమియా టేక్ కేర్ సెంటర్‌లో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ అల్లం. శ్రీనివాసులు, డాక్టర్ పి. శివప్రసాద్ డాక్టర్ వి.గోపిలను ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, గత సంవత్సరం నవంబర్ నెలలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి స్థల సేమియా డే కేర్ సెంటర్ ను ప్రారంభించారని, అప్పటినుంచి ప్రతి మంగళ శుక్రవారంలో తల సేమియా బాధిత చిన్నారులకు అవసరమైన ఉదర పరీక్షలు కావలి పట్టణానికి చెందిన వైద్యుడు డాక్టర్ పి. శ్రీధర్, డాక్టర్ అల్లం శ్రీనివాసులు డాక్టర్ వి.గోపి, డాక్టర్. ప్రవీణ్, తదితరులు ఉచితంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. రెడ్‌క్రాస్‌లో పనిచేస్తున్న డాక్టర్లు వైద్య సేవలను పర్యవేస్తూ సహకరిస్తున్నారని పేర్కొన్నారు. రెడ్‌క్రాస్, తల సేమియా బాధిత చిన్నారుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డి.రవిప్రకాష్ వైస్ చైర్మన్ కే.హరినాధపరెడ్డి కార్యదర్శి బీఎస్ ప్రసాద్, టీం సేవియర్ సభ్యులు కనుమరులపూడి భార్గవ్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలం సర్వరాబాద్ సమీపంలోని జాతీయ రహదారిపై ఈనెల 19న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తిరుపతి వైద్యశాల్లో చికిత్స పొందుతున్నా మైదుకూరు శ్రీనివాసులు మంగళవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు ఈనెల 19న సీతారాంపురం వైపు నుండి బైక్‌పై ఉదయగిరి వస్తున్నాడు. సర్వరా బాద్ వద్దకు వచ్చేసరికి బైక్ ప్రమాదవశాత్తు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో శ్రీనివాసులు తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో కుటుంబసభ్యులు చికిత్స కోసం తిరుపతిలోని ఓ ప్రయివేట్ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. శ్రీనివాసులు మృతితో పట్టణంలోని మంగళగిరి కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌లో సత్తా చాటిన విద్యార్థులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని మేకపాటి గౌతమ్ రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో మంగళవారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ మేరా యువభారత్ ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గ బ్లాక్ లేవర్ స్పోర్ట్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొని ఖోఖో గేమ్ నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉదయగిరి విద్యార్థినీలను ఓడించి ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే 100 మీటర్స్ రన్నింగ్ నందు కూడా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి విద్యార్థినిలు ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్లు వెంకటసురేష్, సుబ్బయ్య, ఏడుకొండలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# త్యాగశీలి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

## సామాజికవేత్త మాలకొండ రెడ్డి వెల్లడి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆంగ్లేయులపై తొలి తిరుగుబాటు జెండా ఎగురవేసి, బ్రిటీష్ వ్యతిరేక పోరాటానికి నాంది పలికిన స్వాతంత్ర్య సమరయోధుడు, మన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని సామాజికవేత్త మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. ఆయన ధైర్యసాహసాలు, త్యాగస్ఫూర్తి చిరస్మరణీయం. అటువంటి మహావీరుడి పేరు స్మరించుకుంటూ కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిగారి పేరు పెట్టుకోవడం మనందరికీ గర్వకారణమని అన్నారు. నేడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా ఘన నివాళులను అర్పించారు.

# బ్రహ్మదేవిలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మదేవిలో మంగళవారం ఆయుర్వేద శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. డమ్మాయి పాళెం ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ వైద్య బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ చంద్రమౌళి 110మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఆయుర్వేద మందులు అందజేశారు. మందులు వాడకం గురించి సమగ్రంగా ఆయన చెప్పడం జరిగింది. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ తప్పనిసరి : సీఐ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ద్విచక్ర వాహన ప్రయాణంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఉండాలని కృష్ణపట్నం సర్కిల్ సీఐ రవి నాయక్ సూచించారు. మంగళవారం నెల్లూరు ముత్తుకూరు రోడ్డు మార్గంలో ఏపీ జెన్కో రోడ్డు సర్కిల్ వద్ద రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు ఆయన అవగాహన కల్పించారు. హెల్మెట్ ఉపయోగం తెలియజేస్తూ బైక్ నడిపేటువంటి రైడర్స్‌కు, వెనుక భాగానికి కూర్చున్న వారికి అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కృష్ణపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ జెపి శ్రీనివాస్ రెడ్డిలు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఆరోగ్యం కుదుటుపడాలని పూజలు



**కావలి, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అస్వస్థత కూలికై బైపాస్ సర్జరీ జరిగిన విషయం కావలి నియోజకవర్గ ప్రజలకు తెలిసినదే, అయితే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజల మధ్యలో ఉండాలని మంగళవారం కావలి రూరల్ మండలంలోని ముందర కొట్టిన దేవాలయంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. 18 గ్రామాలకు సంబంధించిన వైకాపా నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, అమ్మవారికి 101 టెంకాయలు గంగమ్మ తల్లికి యువజన నాయకులు కొట్టి అమ్మవారికి పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆరోగ్యపరాలని అమ్మవారి కటాక్షంతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకాయమ్మ, జడ్పీటీసీ జంపాలి రాఘవులు, మాజీ ఏఎంసి చైర్మన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# రైతులకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే కాకర్ల

**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఇది రైతు ప్రభుత్వం రైతులకు అండగా ఉంటా మంటూ ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. మంగళవారం చిన్న క్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అవుట్ ఫ్లో వద్ద కావలి కాల్వకు కాకర్ల సురేష్ ప్రవీణ దంపతులు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం లో మైనర్ ఇరిగేషన్ కు ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదని, వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీ దేనన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి పాలనలో నియోజకవర్గంలోని 149 చెరువులకు నీటి సంఘాల చైర్మన్ లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. చైర్మన్లు కొన్నిచోట్ల వారి సొంత నిధులను వెచ్చించి చెరువులకు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారు అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నడూ లేని విధంగా కావలి కాలువ కింద రెండు పంటలకు నిలిచిన ఘనత టిడిపి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దేనన్నారు. కాకర్ల సురేష్ సతీమణి ప్రవీణ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం పంటలు బాగా పండి రైతన్నలు సుభిక్షంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు వేల్పుల వేణుగోపాల్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అన్నవరంలో ఉన్న సమస్యలను పరిష్కరించిన ఘనత కాకర్లకే జరిగిందన్నారు. కాకర్ల సురేష్ అన్న లాంటి ఎమ్మెల్యే ఉండడం తమ అదృష్టంగా ఆయన అభివర్ణించారు.



ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ అప్పల నాయుడు, వంటేరు జయచంద్రారెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి గంటా అశోక్, దగ్గు మాటి మాల్యాద్రి రెడ్డి, చిత్తా బత్తిన మస్తాన్ రెడ్డి,కూరపాటి మాలకొండా రెడ్డి, కంచర్ల వినోద్, పూనూరు రామకృష్ణ రెడ్డి, పచ్చ పెంచుల నాయుడు, పువ్వుం రోసి రెడ్డి, పువ్వుం రవి, కొల్లా రాదా కృష్ణా, పులుగుంట మహేంద్ర రెడ్డి, సింగమనేని మనోజ్ కుమార్, మట్టెపు కొండల రావు, మదన్, స్వర్ణ కొండప నాయుడు, సుధీర్ బుట్టి దర్గా బాబు, మాదిరెడ్డి సుబ్బారెడ్డి, ఎదురూరి రామిరెడ్డి, జనసేన నాయకులు నిమ్మల పల్లి రామ్ చైతన్య, జానీ, మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పర్యావరణపై అవగాహన ర్యాలీ




**కావలి, మేజర్‌న్యూస్ :** జవహర్ భారతి డిగ్రీ కళాశాలకు చెందిన రెండు ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపులో భాగంగా ఏడో రోజు మంగళవారం కావలి శివారులోని పెంకులు ఫ్యాక్టరీ, చెరువు కట్ట దగ్గర ఉన్న ఎస్టీ కాలనీలో పర్యావరణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పర్యావరణం, పచ్చదనం, అపరిమితమైన ప్లాస్టిక్ వాడకం, మొదలైన అంశాలపై నినాదాలు ఇస్తూ కాలనీలోనే అన్ని ప్రాంతాల్లో తిరిగి ర్యాలీని నిర్వహించారు. అనంతరం కాలనీలోనే వయోవృద్ధులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. మధ్యాహ్నం నుండి జరిగిన ఈ ఏడు రోజుల స్పెషల్ క్యాంపు కార్యక్రమం ముగింపు సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. మా కళాశాల విద్యార్థిని విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా గ్రామాల్లో క్షేత్రస్థాయి క్యాంపుల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సెల్ఫ్ ఫైనాన్స్ కోర్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి మాట్లాడుతూ.. విద్యార్థి దశనుండే పిల్లలు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని క్లుప్తంగా వివరించారు. రిటైర్డ్ అధ్యాపకులు డాక్టర్ ఆర్.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ.. కురు గ్రామాలలో విద్యార్థులు ఒక వారం రోజులపాటు క్యాంపులో పాల్గొన్నట్లయితే అక్కడ ప్రజల జీవన విధానం వారి సామాజిక అంశాలు అవగాహతమవుతాయని వారు తెలి పారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పి.నాగేశ్వరరావు ఎస్కెయుబ్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎం. వెంకటేశ్వర్లు పి.భాస్కరరావు డాక్టర్. ప్రసాద్ రెడ్డి, డాక్టర్ సిహెచ్. సుబ్బరాయుడు, డాక్టర్ ఎం.చంద్రశేఖర్, టీవీ రమణ, డాక్టర్ జి.రమణారెడ్డి, జాతీయ సేవా పథకం వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చట్టాలెన్ని వున్నా మహిళలపై ఆగని హింస : న్యాయమూర్తి వాణి

### అంతర్జాతీయ మహిళా హింస నిర్మూలన దినోత్సవం

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడుస్తున్నా మహిళలపై హింస దౌర్జన్యం అకృత్యాలు ఆగడం లేదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి ఆవేదన చెందారు. మహిళా హింస నిర్మూలన దినోత్సవం సందర్భంగా న్యాయమూర్తి వాణి మంగళవారం స్థానిక డికె మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. మహిళల రక్షణ కోసం ఎన్ని చట్టాలు చేసినా వాటిపై ప్రభుత్వం న్యాయ స్థానాలు ఎప్పటి కప్పుడు అవగాహన కల్పిస్తున్నా ప్రతి రోజూ ఎక్కడో ఓ చోట అకృత్యాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పోక్సో లాంటి కఠినమైన చట్టాలు గృహ హింస వరకట్నం నిషేధ చట్టాలు పకడ్బందీగా అటు పోలీసు శాఖ ఇటు న్యాయ వ్యవస్థ సమర్థవంతంగా అమలు చేస్తున్నా మహిళలపై నేరాలు ఘోరాలు తగ్గుముఖం పట్టడం లేదని



న్యాయమూర్తి ఆవేదన చెందారు. మనిషి ప్రవర్తనలో మార్పు వస్తేనే మహిళలకు రక్షణ కలుగుతుందని న్యాయమూర్తి పేర్కొన్నారు. ప్రతి మహిళ విద్యార్థులు సమస్యలు ఎదురైతే ధైర్యంగా ముందుకు వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమణారెడ్డి అధిక సంఖ్యలో విద్యార్థులు స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : సీఐ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో వాహనాల తనిఖీలో భాగంగా మంగళవారం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.రాజేశ్వరరావు తన సిబ్బందితో ద్విచక్ర వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా కొంతమందిని పరీక్షించగా మద్యం సేవిస్తూ నడుపుతున్న ఇద్దరినీ పరీక్షించి వారిని కావలి ప్రిన్సిపల్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వద్ద ద్విచక్ర వాహనదారులు హాజరపరచగా ఒక్కొక్కరికి పదివేల రూపాయల జరిమాను విధించారు. అనంతరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, అలాగే మైనర్ బాలురకు, బాలికలకు ద్విచక్ర వాహనం ఇవ్వకూడదని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

## అన్నదాత సుఖీభవ కరపత్రాల పంపిణీ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకిలో మంగళవారం అన్నదాత సుఖీభవ కరపత్రాలను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, నాయకులు పులుగుంట మధుమోహన్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మునగాల తిరుమలరెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ నగదు అందిందా లేదా వంటి విషయాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానిక నాయకులు వ్యవసాయ శాఖ అధికారులతో ప్రతి రైతును కలసి రైతన్నల సాధక బాధకాలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి శేషగిరి, అగ్రికల్చర్ ఏఈ శ్రీవాణి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఇళ్ళు నిర్మాణాలకు దరఖాస్తులు చేసుకోండి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, జనసేన ఉదయగిరి నియోజకవర్గం పీఓసీ కొట్టె వెంకటేశ్వర్లు నాయకత్వంలో పేదలకు గూడు కల్పించడమే లక్ష్యమని ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకులు పేర్కొన్నారు. గృహ నిర్మాణాల కొరకు గ్రామంలో జనసేన నాయకులు, ఎన్డీఏ కూటమి సభ్యులు భాగ్యస్వాములై ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించుకునే విధంగా ప్రతి ఒక్కరూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు లబ్ధిదారులను గుర్తించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారిని సంప్రదించి ప్రతి లబ్ధిదారునికి ఇళ్లు మంజూరు చేసే భాగంలో, మంగళవారం జలదంకి పంచాయతీ తహసీల్దార్ ఆఫీస్ దగ్గర ఉన్న ఎస్టీ కాలనీలో ఇళ్లు, ఇంటి స్థలం లేని స్థానికులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్ సమక్షంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయించారు.


## విలుకానిపల్లిలో బీజేపీ శిక్షణా తరగతులు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని విలుకానిపల్లిలో టీఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఆరు జిల్లాల బీజేపీ మండల అధ్యక్షుల శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలకు దశ-దిశ మార్గాలు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద కార్యకర్తల బలం కలిగిన పార్టీ అని, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ధర్మం పాటిస్తూనే పార్టీ విస్తరణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతిపక్షానికి వచ్చిన ఓట్ల శూన్యతను భర్తీ చేసే క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ నేతృత్వంలో పార్టీ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, జోనల్ ఇన్‌చార్జ్ నాగోతు రమేష్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్, దువ్వూరు రాధాకృష్ణారెడ్డి, భరత్, యశ్వంత్ మాల్యాద్రి, జిల్లాల మండల అధ్యక్షులు, స్థానిక నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యదర్శి బకాయిల వసూళ్లపై శ్రద్ధ వహించాలి

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టీపీఆర్ఓ వాసు బాబు సంయుక్తంగా రెవెన్యూ సిబ్బందితో వారాంతపు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థకు చెల్లించవలసిన రెవెన్యూ బకాయిల వసూళ్లపై దృష్టి సారించాలని రెవెన్యూ సిబ్బందిని ఉద్దేశించి ఆదేశించారు. ప్రతి కార్యదర్శి రోజువారి వసూళ్లలో జీరో కలెక్షన్ లేకుండా ఆర్ఐలు, ఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ విషయంలో ప్రత్యేకంగా ప్రిన్సిపల్ సెక్రటరీ, సీడీఎంఏలు ప్రతివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్నారని తెలియజేశారు. సచివాలయ పరిధిలోని కొత్తగా నిర్మించిన భవనాలు, అదనపు అంతస్తులు నిర్మించిన భవనాలను, ఖాళీ స్థలాలను గుర్తించి పన్ను పరిధిలోకి తీసుకురావాల్సిందిగా ఆదేశించారు. నిర్దేశించిన వారాంతపు లక్ష్యాలను ప్రతి కార్యదర్శి రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తప్పకుండా అధిగమించాలని ఆదేశించారు. సచివాలయ పరిధిలో రెవిన్యూ వసూళ్ల కొరకు తిరుగు సమయంలో పురమిత్ర యాప్ గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారి వారి చేత యాప్‌ను డౌన్‌లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం, నగరపాలక



సంస్థ పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మీటింగ్లలో నిర్దేశించిన పలు అంశాలను ఎప్పటికప్పుడు సంబంధించిన సచివాలయ సిబ్బందితో పంచుకొని పురోగతి సాధించాలని ఈ సందర్భంగా ఆదేశించారు. అలాగే ప్రతి కార్యదర్శి విధులలో భాగంగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తప్పకుండా బకాయిల వసూళ్లు పై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీపీఎస్ పై అవగాహన కల్పించండి




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఆర్‌డీడీటీపీ మధుకుమార్ ఎల్‌టీపీలు, ప్లానింగ్ సిబ్బందికి మంగళవారం జిల్లా స్థాయి అవగాహన సదస్సును పీపీటీ ద్వారా నిర్వహించారు. జిల్లాలోని కందుకూరు, బుచ్చి, అల్లూరు, ఆత్మకూరు ప్లానింగ్ సిబ్బంది, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలకు సంబంధించి ఎల్టిపీలను ఉద్దేశించి ఈ సందర్భంగా మధు కుమార్ మాట్లాడుతూ ప్రతి భవనంను ప్లానింగ్ సెక్రటరీలు ప్లానింగ్ సిబ్బంది సందర్శించి, భవన యజమానులకు బీపీఎస్ గురించి అవగాహన కల్పించి వారి చేత బీపీఎస్ కొరకు అర్జీ దాఖలా చేయించాలని తెలిపారు. తద్వారా వచ్చిన అప్లికేషన్లను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలని, అలాగే ఎల్ఆర్ఎస్ అప్లికేషన్లను వెంటనే వెరిఫై చేసి క్లోజ్ చేయాల్సిందిగా ఆదేశించారు. గతంలో బీపీఎస్ కొరకు దాఖలు చేసిన దరఖాస్తులను ఈ స్కీము ద్వారా పూర్తి చేయించాలని సూచించారు. భవన యజమానులతో ముందుగా పదివేల రుసుమును చెల్లించి అప్లికేషన్ రిజిస్ట్రేషన్ ద్వారా స్కీము పరిధిలోకి తీసుకొని రావాలని సూచించారు. ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాల అమలులో ఎల్‌టీపీలు వ్యక్తపరిచిన వివిధ సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రఘునాథరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, నుడా ప్లానింగ్ ఆఫీసర్ కాలేషా, టీపీఓ సతీష్, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్, ప్లానింగ్ సిబ్బంది హాజరయ్యారు.

# మల్లమ్మగుంట ఎస్టీ కాలనీలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మేజర్ పంచాయతీ పరిధిలోని మల్లమ్మగుంట ప్రాంతంలోని గిరిజన కాలనీలో రాపూరు సీవీకే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించిన ఎన్ఎస్ఎస్ యూనిట్ స్పెషల్ క్యాంప్‌ను మంగళవారం ఏర్పాటు చేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ స్పెషల్ క్యాంప్‌ను భూపతి జయమ్మ, సీవీకే ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి తదితరులు సంయుక్తంగా ప్రారంభించారు. వారం రోజులపాటు స్పెషల్ ఎన్ఎస్ఎస్ యూనిట్ క్యాంప్ ప్రాంతంలో వివిధ కార్యక్రమాలు చేపడుతుందని ప్రిన్సిపాల్ కృష్ణవేణి ఈ సందర్భంగా తెలియజేశారు. మల్లమ్మవంట ఎస్టీ కాలనీ ప్రాంతంలో పది రోజులపాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, పర్యావరణం పరిశుభ్రత, మొక్కలు నాటడం, సీజనల్ వ్యాధులపై అవగాహన తదితర కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకట రాజేష్, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి జీ.సాయికిరణ్, ఎంపీడీవో ఆఫీస్ ఏవో దశరథ రామిరెడ్డి, స్థానిక ప్రాథమిక




పాఠశాల ప్రధా నోపాధ్యాయులు రమా, జేమ్స్ స్కూల్ కరస్పాండెంట్ మునీందర్‌రెడ్డి కళాశాల లెక్చరర్స్ సరిత, సుధాకర్, మీనాకుమారి, సుధావలి, పెంచలయ్య, రామలింగయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి : ఆర్డీఓ పావని

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని, హాస్పిటల్‌కు వచ్చే వారికి సక్రమంగా సేవలందించాలని ఆత్మకూరు రెవిన్యూడివిజనల్ అధికారిణి భూమిరెడ్డి పావని వైద్యులకు, సిబ్బందికి సూచించారు. ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్యశాలలో కాన్పులవిధానం, రోగుల వివరాలు, అందిస్తున్న సేవలు, తదితర అంశాల గురించి ఆమె వైద్యాధికారులతో సమీక్షించారు. హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ మునికృష్ణతో కలిసి ఆర్డీవో ఈ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఇటీవల సిజేరియన్ కాన్పులు అధికశాతం జరుగుతున్న దృష్ట్యా ఆ శాతాన్ని తగ్గించేలా తగు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్(అభ) యాప్‌ను ఉపయోగించి ప్రభుత్వ వైద్యశాలలో వైద్యసేవలు అందుకుంటున్న రోగుల వివరాలను



ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ఈవిషయమై వైద్యసిబ్బంది శ్రద్ధచూపాలని ఆమె సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వైద్యశాలల్లో కాన్పులు సిజేరియన్ ద్వారా అధికంగా జరుగుతున్నాయని, సాధారణ కాన్పులు జరిగేందుకు తగు శ్రద్ధతో చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అలాగే అభ యాప్ ద్వారా రోగుల ఆరోగ్యవివరాలను క్రమం తప్పకుండా నమోదు చేయాలన్నారు. విద్యార్థుల్లో మానసికస్థైర్యాన్ని పెంపొందించేలా వారికి తగిన అవగాహన కల్పించాలని ఆమె వైద్యులను కోరారు. అధికంగా ప్రభుత్వ వైద్యశాలలకు పేద,మధ్యతరగతి ప్రజలు వస్తుంటారని, వారిని ఆప్యాయంగా ఆదరించి వైద్యసేవలందించాలని పావని సూచించారు. వైద్యాధికారులు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో హాస్పిటల్ వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలు సుస్థిరభివృద్ధి పై ఒక్కరోజు శిక్షణ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు ప్రజా పరిషత్ కార్యాలయంలో పొదుపు గ్రూపుల మహిళల తోటి మండల థీమ్ 5, క్లిన్ అండ్ గ్రీన్ అనే అంశంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టేరు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలు సుస్థిరభివృద్ధి దిశగా ప్రతి గ్రామంలో క్లిన్ అండ్ గ్రీన్ అనే అంశంపై ఎంపీడీఓ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి నుండి పారిశుధ్యంపై అవగాహన పెంచుకొని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలన అనే అంశాన్ని ప్రతి ఒక్క మహిళ గ్రామాల్లో అవగహన కల్పించాలని చూచించారు. మహిళలకు పరిసరాల పరిశుభ్రతపై చిన్న పోటీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతే కాకుండా పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకొని గ్రామాలు సుస్థిర అభివృద్ధికి దోహదపడేలా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివోఏలు, పొదుపు గ్రూపు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమితోనే రైతులకు ప్రయోజనాలు : టీడీపీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** టీడీపీ ప్రభుత్వ పరిపాలనలోనే రైతులకు ప్రయోజనాలు కలుగుతున్నాయని పిడతా పోలూరు గ్రామపంచాయతీ పల్లెపాడు దీన్నే తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయం, మత్స్య, పశువైద్య శాఖల అధికారుల బృందం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి రైతుల ఇళ్లకు వెళ్లి ప్రచారం చేస్తూ కరపత్రాలు అందజేశారు. రైతన్న మీకోసం రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు నావూరు పెంచలయ్య, నాగిరెడ్డి కొండారెడ్డి, దండు శ్రీనివాసులు, మండల టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ కరీముల్లా, గ్రామస్తులు ఉన్నారు. ఆయా శాఖల సహాయక అధికారుల బృందం శ్రీనివాసులు, స్వాతితోపాటు ప్రకృతి వ్యవసాయం సిబ్బంది రైతుల సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వ యాప్ నందు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కుటుంబ సభ్యుని ప్రమాద బీమా



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని విలుకాని పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రమాద బీమా పథకం కింద గద్దిపుష్పమ్మ అంబూరు శారదలకుమంగళవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రూ.6లక్షల ప్రమాద బీమా అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి గోపిరెడ్డి వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త పార్టీ సభ్యత్వం తీసుకోవాలని కోరారు ఏదైనా దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగినప్పుడు కుటుంబ సభ్యులకు రూ.5లక్షలు బీమా ఉపయోగపడుతుందని తెలిపారు.

# వేణుగోపాల్‌కు అభినందనలు : యోగ సాధన సభ్యులు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఇటీవల విజయవాడ, తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం నందు జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు-2025 భాగంగా కోహేన్స్ సౌజన్యంతో రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం సహకారంతో మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ నిర్వహణ సారధ్యంలో జరిగిన కార్యక్రమంలో నెల్లూరు జిల్లాలో సమాజసేవా కార్యక్రమాల పట్ల ఎన్నో విజయవంతమైన కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను జాతీయ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న శుభసందర్భంగా మంగళవారం బుజబుజనెల్లూరులోని శేషు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆవరణం నందు బుజబుజనెల్లూరు యోగ సాధన సభ్యులు జిల్లా పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు అవధానం సతీష్ శర్మ మాట్లాడుతూ.. ప్రాథమిక వైద్య సేవలు అందించే వేణుగోపాల్ సమాజ సేవ కార్యక్రమాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించిన దానికి గుర్తుగా ప్రముఖ గాయకులు గజల్ శ్రీనివాస్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో శేషు స్కూల్ కరస్పాండెంట్ బోనబోయిన ఆదిశేషు, యోగసభ్యులు జన్మి రమణయ్య, సాగల సాయి, ఒంటేరు రాజగోపాల్, జనార్ధన్‌రావు, నాగేశ్వరరావు, చెమర్తి శ్రీనివాసులు, జనార్ధన్ రావు, పిగిలం గోవర్ధన్‌లు పాల్గొన్నారు.



# రైతుల కొరకు నీకోసం కార్యక్రమం : ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మంగళవారం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఈ కార్యక్రమాన్ని కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నే గ్రామంలో ప్రారంభించారు. మీకోసం కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం చేయాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ అధికారి డీపీఎం రాజకుమార్ మాట్లాడుతూ.. ప్రజలు రసాయన ఎరువులు వాడటం వల్ల రైతులకు ప్రకృతి వైపరీత్యాల ఏ విధంగా నష్టాలు వాటిల్లాయో వాటి గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం మోర్ల వెంకాయమ్మ ఇంటి దగ్గరికి గార్డెన్ వేయడం జరిగింది. ఇంటిలోనే కిచెన్ గార్డులను వేసుకొని కూరగాయలు పండించుకుని తినడం వల్ల మన ఆరోగ్యం బాగుంటుంది ఖర్చు తక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.లలిత, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది మునిరాజ్, ఉష భవాని, ఐసిఆర్పిఎస్ ప్రభాకర్, రమేష్, సుజాత, లావణ్య మల్లేశ్వరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# టైలర్స్ కాలనీ నందు సైడ్ కాలువలు, రోడ్డు మరమ్మత్తులు చేయాలి

## సీపీఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ నియోజకవర్గం పరిధిలోని 31వ డివిజన్, టైలర్స్ కాలనీ నందు సైడ్ కాల్వలు, స్కూల్ మరమ్మతులను వెంటనే చేపట్టాలని, ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, సిపిఎం పార్టీ 31వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రం పంచడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ 31వ డివిజన్ శాఖ కార్యదర్శి బి.నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. టైలర్స్ కాలనీ ఏర్పడి దాదాపు 30 సంవత్సరాలు అవుతున్నది. ఇక్కడ సంవత్సరాలు తరబడి ప్రజలు నివాసం ఉంటున్నారు. అయినా కూడా ఇప్పటికీ ఇంటి పట్టాలు మంజూరు చేయకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా సైడ్ కాలవల, రోడ్లు సక్రమంగా లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి సైడ్ కాలువలు, సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ఉన్న స్కూల్లో అనేకమంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. సంవత్సరాలు తరబడి స్కూల్ మరమ్మతులకు నోచుకోకపోవడం వలన పెచ్చులు ఊడిపోతున్నాయి. విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో భవననిర్మాణ కార్మిక సంఘం రూరల్ కార్యదర్శి ఎస్కె ఖలీల్, ఎస్డి జబ్బార్‌బాయ్, ఓ.గంగాధర్, రమణారెడ్డి, ఎస్కే మున్వర్, ఎస్కే హుస్సేన్, ఎస్కే షబ్బీర్. పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పాఠశాలలో బేటి బచావో బేటి పడావో

**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకి లోని ఉన్నత పాఠశాలలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎనిమిది, తొమ్మిదవ తరగతుల విద్యార్థులకు బాల్య వివాహాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జలదంకి సెక్టార్ సూపర్వైజర్ సుహాసిని విద్యార్థులకు ఆరోగ్యం ఆహారం తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు సరితా, పద్మా, ప్రమీల, విజయ, సౌజన్య, సుగుణ హాజరయ్యారు.



# పాలక మండల సభ్యుల సమావేశం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి వ్యవసాయం మార్కెటింగ్ ప్రధాన మార్కెట్ యార్డ్ మద్దూరు పాడు నందు మంగళవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, గౌరవధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ కావలి పాలకవర్గ అలేఖ్య చైర్మన్ వారి అధ్యక్షతన శిలాఫలకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరై పాలకమండల సభ్యుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మార్కెటింగ్ యాడ్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య ఆధ్వర్యంలో ఈ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం పాలకమండలి సభ్యులను పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సమా వేశంలో అభివృద్ధి పనుల అజెండాను ప్రవేశపెట్టారు. మొదటిగా రైతు బజార్ అభివృద్ధి కొరకు 55లక్షలతో కార్యాలయం, గోదాముల నిర్వహణ కొరకు 96లక్షలతో కావలి నియోజకవర్గం నందు గ్రామాలలో గ్రామాలు రోడ్డు నిర్మించుటకు 11.35లక్షలతో ప్రతిపాదనలు వ్యవసాయ మార్కెటింగ్ గుంటూరు వారికి పంపించడం జరిగిందని, మదురుపాడు యార్డు ఆవరణంలో భూసార పరీక్ష, కేంద్రాలు, బోన్లు ఏర్పాటు చేయు ఇతర అంశాలపై చర్చలు నిర్వహించారు. కార్యక్రమంలో పాలకి మండల సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోటంరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరికలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కొండ్లపూడి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బట్ట తిమోతి, బట్ట ఇసాక్, బట్ట మోషే, తోటపల్లి సుబ్బారావు, బల్లి శ్రీనివాసులు, టి.సుబ్రహ్మణ్యం, దశయ్య మరియు వారి మిత్రబృందం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి, సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరం కలసికట్టుగా ఒక్కతాటిపై ఉండి, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. నన్ను నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరుతున్న ప్రతిఒక్కరికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇన్‌ఛార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ జలదంకి సుధాకర్, టిడిపి నాయకులు ఒంటేరు విజయ్ కుమార్, కరణం అశోక్, అల్లం సునీల్ యాదవ్, పరంధామిరెడ్డి, బత్తల శేఖర్, గంధం మహేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో ఎదుట ఎస్‌డబ్ల్యుఎఫ్ ఉద్యోగుల నిరసన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఏలూరు ఆర్టీసీ డిపోలో అక్రమంగా సస్పెన్షన్‌కు గురైన ఉద్యోగులపై సస్పెన్షన్ ఎత్తి వేసి వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మంగళవారం అసంఘ ఉద్యోగులు డిపో ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎస్థానీ బాష మాట్లాడుతూ.. ఏలూరు డిపో పెట్రోల్ బంకులో జరిగిన అవకతవకలకు సంబంధించి అసలు దోషులను వదిలి సంబంధంలేని వారిని విధుల నుండి సస్పెన్షన్ చేయడం దారుణ మన్నారు.ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ అధ్యక్షులు కామ్రేడ్ సుందరయ్యను కూడా కక్ష సాధింపు చర్యతో విధుల నుండి సస్పెన్షన్ చేయడం సిగ్గుచేటన్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ ఈ సస్పెన్షన్ను తీవ్రంగా ఖండింస్తు న్నద న్నారు. సస్పెన్షన్ను రద్దుచేసి తక్షణము సంబంధం లేని వ్యక్తులను విధులకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం నాయకులు పి.శివకుమార్, ఎస్.రవి, వి.రవిబాబు, ఎస్కే ఖాన్సా, జి.సురేష్, కే.మనోహర్, ఏ.మాలకొండయ్య, ఎస్కే ఖాదర్ మొహియుద్దీన్, ఎస్కే నజీర్ అహ్మద్, కే.మల్లిఖార్జునరావు, పీవీ రమణయ్య, ఎస్కే అబ్దుల్ కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల పెంపకం, నాణ్యమైన విత్తనాల ఉత్పత్తిపై శిక్షణ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండల కేంద్రం మత్స్య కళాశాలలో మూడు రోజులపాటు అనగా బుధవారం నుంచి శుక్రవారం వరకు జాతీయ మత్స్య అభివృద్ధి మండలి నిధులతో చేపల పెంపకం రైతాంగానికి చేపల పెంపకం, నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి అంశంపై శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ ఆనంద్ ప్రసాద్ మంగళవారం తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి ఆన్ స్పెషల్ డ్యూటీ ఆఫీసర్ డాక్టర్ టిసుగుణ హాజరై ప్రారంభోత్సవం చేస్తారని పేర్కొన్నారు. కళాశాల ఉన్నతాధికారులు, నాబార్డు అధికారులు పాల్గొంటారని తెలియజేశారు. రైతులు హాజరై శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలి : సీఐ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వెజెండ్ల ఆదేశాల మేరకు వెంకటాచలం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈనాడు కార్యాలయం సమీపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటాచలం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.సుబ్బారావు, ఎస్ఐ ఆంజనేయులు పాల్గొని వాహనదారులకు హెల్మెట్ వినియోగం అవసరాన్ని వివరించారు. వాహనదారులు ప్రాణ భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని పోలీసులు ప్రజలకు సూచించారు.

# జిల్లాలో పర్యాటకరంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు

- పర్యాటక ప్రదేశాలను శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు
- పర్యాటకులను ఆకర్షించేలా మౌలిక వసతుల కల్పన
- పర్యాటకరంగ అభివృద్ధితోనే జిల్లా అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా, చారిత్రాత్మకంగా పర్యాటక రంగ అభివృద్ధికి ఉన్న అపారమైన అవకాశాలను అందిపుచ్చుకుని, పర్యాటక ప్రదేశాలను భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ పర్యాటకశాఖ అధికారులకు సూచించారు. మంగళవారం నెల్లూరు ఆర్అండ్‌బి అతిథిగృహంలో పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులతో లంకా దినకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణ ఆంధ్రప్రదేశ్ సాధనలో పర్యాటకరంగం అభివృద్ధిని కీలక భాగస్వామ్యం చేస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రసాద్, స్వదేశీ దర్శన్, సాస్కీ వంటి పథకాల ద్వారా పర్యాటక రంగం అభివృద్ధి కోసం నిధులు విడుదల చేస్తూ వికసిత్ భారత్ కోసం సంకల్పిస్తున్నారని చెప్పారు. జిల్లాలో పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి సాధించడం ద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు గణనీయంగా పెంచవచ్చన్నారు.

**మైపాడు బీచ్ అభివృద్ధికి 77 లక్షలతో ప్రణాళికలు**

ఆధునిక హంగులతో సముద్ర తీరప్రాంతం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి అవకాశాలు జిల్లాకు ఉన్నాయన్న లంకా దినకర్, మైపాడు



బీచ్ పర్యాటకంగా అభివృద్ధికి అవకాశం ఉన్నా అరకొర మౌలిక సదుపాయాల వల్ల పర్యాటకులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పారు. మైపాడు బీచ్ వద్ద ముందస్తుగా ఇప్పుడున్న సదుపాయాల ఆధునీకరణకు 77 లక్షల రూపాయలు ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేశారని చెప్పారు. పెన్నానది ఒడ్డున నెల్లూరు పట్టణానికి 6 కిలోమీటర్ల దూరంలో పల్లిపాడు వద్ద పినాకినీ సత్యాగ్రహ గాంధీ ఆశ్రమం అభివృద్ధి పనులకు 26.04 కోట్లతో డిపిఆర్ తయారు చేసినట్లు చెప్పారు. బకింగ్‌హామ్ కెనాల్ అభివృద్ధి పనులు కూడా చేపట్టినట్లు చెప్పారు. దీంతో సముద్రంతో కనెక్టివిటీ కలిగి పర్యాటకులు ఆకర్షితులవుతారని చెప్పారు.

**ఉదయగిరిలో చారిత్రాత్మక వారసత్వ సంపద అభివృద్ధికి చర్యలు**

మన చారిత్రాత్మక వారసత్వ సంపద వృద్ధిలో భాగంగా ఉదయ గిరి హిల్ ఫోర్ట్, నరసింహ స్వామి దేవాలయం అభివృద్ధి కోసం 36.50 కోట్లు, ఉదయగిరిలోని రంగనాయకుల దేవాలయం అభివృద్ధికి 13.25 కోట్లు, శ్రీకృష్ణ దేవాలయ అభివృద్ధికి 2.45 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసినట్లు చెప్పారు. బుచ్చిరెడ్డిపాలెం వద్ద కురుగుండ కనిగిరి రిజర్వాయర్ పర్యాటక కేంద్రం అభివృద్ధి కోసం 22.23 కోట్లు పెంచలకోనలోని రామాయణ, మహాభారత ఘట్టమైన చారిత్రాత్మక పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని కశ్యప్ మహర్షి నిర్మించారని, సప్త ఋషులు యజ్ఞం చేసిన ప్రాంతంగా చెప్పబడుతున్న ఈ దేవాలయం అభివృద్ధి కోసం 20.62 కోట్లతో పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారుచేసినట్లు చెప్పారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ద్వారా కేంద్ర ప్రభుత్వ సహకారంతో జిల్లాలో టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధి పనులు మొదలుపెట్టేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. సమావేశంలో పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి లక్ష్మీనరసింహారావు, జిల్లా అభివృద్ధి, పర్యవేక్షణ కమిటీ సభ్యులు పెనుబల్లి కృష్ణచైతన్య, సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఇందుకూరుపేట తహసిల్దార్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కూటమి ప్రభుత్వ సంకల్పం : టీడీపీ నేతలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ సంకల్పమని, వారి అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు రైతన్నలను ఆదుకునేలా అనేక చర్యలు తీసుకుంటున్నారని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని 8, 9వార్డుల పరిధిలో తెలుగుదేశం నాయకులు, ప్రజాప్రతినిధులు రైతన్నా.. మీకోసం.. కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. వారు ఇంటింటికెళ్లి రైతులకోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల వివరాలు తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. రైతులకు అన్నీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారి యోగక్షేమలను గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి తదితరులు ప్రసంగించారు. రైతుల సంక్షేమం, రైతుల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తుందని, కోట్లాదిరూపాయలు వెచ్చిస్తుందని, ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తుందన్నారు. రైతులకు అవసరమైన యూరియా తదితర ఎరువులను సొసైటీలద్వారా, రైతుసేవాకేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్నామని, విత్తనాలను అందిస్తున్నామని, రైతులు పండించే ధాన్యంను విక్రయించుకునేలా ధాన్యంకొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు లాభసాటిగా వ్యవసాయం సాగించాలన్న సంకల్పంతో ఆధునిక వ్యవసాయ విధానాలు పాటించేలా, ప్రకృతిసేద్యం అలవరుచుకునేలా ముఖ్యమంత్రి



చంద్రబాబు పంచసూత్రాలను ప్రకటించారని, వాటిపట్ల అందరూ అవగాహన పెంపొందించుకోవాలని, ఆ విధానాలు పాటించి తక్కువ వ్యయంతో అధికదిగుబడులు సాధించి లాభాలు పొందాలని చంద్రారెడ్డి సూచించారు. తమ పొలాల్లో భూసారపరీక్షలు చేయించుకోవాలని, తదనుగుణంగా ఎరువులను వినియోగించాలని, రసాయనిక ఎరువుల వాడకం తగ్గించుకోవాలని, సేంద్రి, పచ్చిరొట్ట ఎరువులను అధికంగా వినియోగించాలని తుమ్మల కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, పట్టణ తెలుగుదేశం ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కర్‌రెడ్డి, పొడమేకల పెంచలయ్యయాదవ్, మొలబంటి రాజశేఖర్, మహబూబ్‌బాషా, కొప్పోలు రమాదేవి, టిడిపి నాయకులు దాసరి మధుసూదనరావు,కొప్పోలు చిన్నపురెడ్డి, సాగర్, ప్రదీప్, ఆయా వార్డుల రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోటంరెడ్డిని కలిసిన జడ్పీ సీఈఓ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని జిల్లా పరిషత్ నూతన సీఈఓ ఎల్.శ్రీధర్‌రెడ్డి మంగళవారం సాయంత్రం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి, జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి మొక్కను అందించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాష్ట్ర టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా జడ్పీ సీఈఓ కలవడం జరిగింది.

## ఆరోగ్యశాఖ మంత్రిని కలసిన మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌ను మొట్టమొదటి సారిగా మిడతల రమేష్ కలిశారు. బీజేపీ సమావేశానికి విలుకాన నిపల్లి వచ్చిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను మిడతల రమేష్, నరాల సుబ్బారెడ్డిలు శాలువాతో సత్కరించారు.

## టీడీపీ ప్రత్యేక సమావేశం వాయిదా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో బుధవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరగాల్సిన ప్రత్యేక సమావేశాన్ని అనివార్యకారణాల వలన వాయిదా వేశామని పట్టణ టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఆవరణలో నియోజకవర్గంలోని ఏఎంసి అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, అన్ని పిఏసిఎస్‌ల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఇంజనీరింగ్ అధికారులతో ఈసమావేశం నిర్వహించేలా నిర్ణయించగా మంత్రి ఆనం అమరావతిలో ముఖ్యమైన సమావేశం ఉన్నందున ఈ సమావేశాన్ని వాయిదా వేశామని, అందరూ గుర్తించాలని, మళ్ళీ సమావేశం జరిగే తేదీని తదుపరి ప్రకటిస్తామని చంద్రారెడ్డి పేర్కొన్నారు.

# ప్రకృతివ్యవసాయం బహుళప్రయోజనకరం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రకృతివ్యవసాయం రైతులకు బహుళప్రయోజనకరమని ప్రకృతివ్యవసాయ విభాగం అధికారులు పదేపదే అవగాహన కల్పిస్తుండగా నాలుగేళ్ళుగా పరిశీలిస్తుంటే ఆత్మకూరు ప్రాంతంలో ఈ సాగు బాగా విస్తరిస్తోంది. స్వల్పవ్యయం, అధికదిగుబడులు, రసయనిక ఎరువులు, పురుగుల మందులు లేకుండా ప్రకృతిసిద్ధమైన వాటితో పంటలు, కూరగాయలు, ఆకుకూరలు సాగుచేయడంతో ఆరోగ్యకరమైన ఉత్పత్తులు లభిస్తుండడంతో క్రమీణా పలువురు రైతులు ప్రకృతివ్యవసాయంపట్ల ఆకర్షితులవుతున్నారు. ఇటీవల ఖరీఫ్2025 సీజన్‌కు సంబంధించి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం వలన పంటలసాగుకు వ్యయం తగ్గుతుందని, నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు లభిస్తాయని, గిట్టుబాటు ధర లభిస్తుందని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం గురించి సిబ్బంది ముమ్మరంగా వివరిస్తూ రైతులను చైతన్య పరుస్తున్నారు. రైతులతో కలిసి క్షేత్రపరిశీలనగావించి అవగాహన కల్పించడంతోపాటు ప్రకృతివ్యవసాయంకు సంబంధించిన ఎరువుల ప్యాకెట్లను, విత్తనాలను కూడా రైతులకు పంపిణీ చేస్తున్నారు. పంటల సాగులో అధికపెట్టుబడులు పెట్టి రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగించి ఆశించిన మేరకు వ్యవసాయంలో ఆర్జన లేని పరిస్థితిలో ప్రకృతివ్యవసాయం అత్యంత ప్రయోజనకరమని చెబుతున్నారు. జీవామృతం తయారుచేసుకొని ఎకరాకు 400కేజీలు వినియోగిస్తే ఏడాదిపాటు పచ్చనిపంటలతో కప్పిఉంచుతుందని, భూమిలో కార్బన్‌శాతం పెరిగి కలుపు నిర్మూలన జరుగుతుందని చెబుతున్నారు. వేపగింజలద్రావణాన్ని పిచికారీ చేస్తే తుగుళ్ళను వ్యాపింపజేసే పురుగులు గ్రుడ్లు పెట్టకుండా నివారించవచ్చు. ప్రతి పంటలో వినియోగించడం వలన రైతులకు ఆర్థిక భారం తగ్గుతుంది. వేప, కానుగ, ఆముదం, నేరేడు, సీతాఫలం వంటి ఐదు రకాల ఆకులతో బ్రహ్మాస్త్రం తయారుచేసి పంటలకు వినియోగిస్తే పురుగుల నివారణ జరుగుతుంది. పంటలకు బలం చేకూర్చే జనుములు, సీలుగులు తదితర 25రకాల విత్తనాలను సమకూర్చుస్తున్నారు. వాటిని పచ్చిరొట్ట ఎరువులుగా వినియోగించుకోవాలి. కోడిగ్రుడ్డు,నిమ్మరసం కలిపిన మిశ్రమంతో సహా బెల్లంద్రావణం, అగ్నిఅస్త్రం, బ్రహ్మాస్త్రం, నీమాస్త్రం, జీవామృతం, మూత్రం కలిపిన మిశ్రమం, ఇంగువద్రావణం తదితరాలను తయారుచేసే విధానాలు, ఉపయోగాలను గురించి సంబంధిత సిబ్బంది రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రకృతివ్యవసాయం గురించి ప్రోత్సహిస్తున్నారు. దాంతో ఆత్మకూరు ప్రాంతంలో ప్రకృతివ్యవసాయం విస్తరిస్తోంది.

## లంక దినకర్‌ను కలిసిన మిడతల



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** 20సూత్రల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ లంక దినకర్‌ను కలిసిన బీజేపీ నేత మిడతల రమేష్, చేనేత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బుధవారపు బాలాజీలు కలిశారు. నెల్లూరు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో లంక దినకర్‌కు మిడతల రమేష్ జిల్లా అభివృద్ధి విషయంలో కొన్ని అంశాలను వివరించారు. ఆప్కాబ్ స్థలాన్ని చేనేత రంగానికి కేటాయించాలని బుధవారపు బాలాజీ లంక దినకర్ దృష్టికి తీసుకెళ్లారు.

# ఆలయ పునర్నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో ఎంతో విశిష్టత, చారిత్రక నేపథ్యం గల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పున:నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నెల్లూరు నగరంలోని మూలాపేటలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవస్థానం పునః నిర్మాణ పనులను స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ పాలకమండలి చైర్మన్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పురాతన, చారిత్రాత్మకంగా ప్రసిద్ధిచెందిన ఆలయాల పునర్నిర్మాణ పనులను జరుగుతున్నాయని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 58 ఆలయాల అభివృద్ధి పనులకు 118.45 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు.నెల్లూరు సంతపేటలో మహిళలకు అత్యంత నమ్మకం గల శ్రీ వెంకటమ్మ పేరంటాలు ఆలయ రాజగోపురం, మహామండపం పనులకు శ్రీకారం చుట్టామని చెప్పారు. కోట్లాది రూపాయలతో నెల్లూరును ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. తొలుత వేణుగోపాలస్వామి ఆలయంలో జరుగుతున్న పనులను మంత్రి పరిశీలించి, పలు సూచనలు చేశారు. పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు వేమిరెడ్డి భాస్కర్‌రెడ్డి, గార్ల వెంకటేశ్వర్లు, నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆలయ పాలకమండలి సభ్యులు, దేవాదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# కాలువల్లో గుర్రపు డెక్క తొలగింపు




**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** విలుకానిపల్లె నుండి మహాలక్ష్మిపురం వరకూ ఉన్న పలుకాలువల్లో గత కొన్ని రోజులుగా గుర్రపు డెక్క ఆకులు అధికంగా పేరుకుపోవడంతో నీటి ప్రవాహం పూర్తిగా నిలిచిపోయింది. వరి సాగుకు కీలకమైన ఈ సమయంలో నీరు చేరకపోవడంతో దిగువ భాగాల రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ.. 'కాలువల్లో ఆకు పేరుకుపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. వెంటనే చర్యలు తీసుకోకపోతే భారీ నష్టం తప్పదు,' అని విన్నవించారు. ఈ నేపథ్యంలో విలుకానిపల్లి సర్పంచ్ ముందు వచ్చారు. రైతుల సమస్యను అత్యవసరంగా పరిగణనలోకి తీసుకుని, ఉపాధిహామీ శ్రామికులను రంగంలోకి దించి సోమవారం కాలువల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకును పూర్తిగా తొలగించే పనులను చేపట్టారు. శ్రామికులు పెద్ద ఎత్తున పనిచేయడంతో కాలువల్లో నీటి ప్రవాహం తిరిగి సజావుగా ప్రారంభమైంది. స్థానిక రైతులు సర్పంచ్ స్పందనను అభినందిస్తూ 'మా సమస్యను వెంటనే గుర్తించి పరిష్కరించడంతో సాగుకు అవసరమైన నీరు సమయానికి అందుతోంది. ఇది ఎంతో ఉపశమనకరం,' అని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి కాలువ శుభ్రతను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నది రైతుల అభిలాష, రైతుల పంటలను కాపాడిన ఈ సత్వర చర్య విలుకానిపల్లిలో ప్రశంసలు అందుకుంటోంది.

# రోడ్లపై నడిచే పరిస్థితి లేదు.. ఒకసారి సందర్శించండి

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని కృష్ణాపురం కంపసముద్రం మార్గంలో రోడ్డు అధ్వానంగా ఉందని పంచాయతీరాజ్ అధికారులు ఒక్కసారి సందర్శించి ఆ రోడ్డును పూర్తి చేయాలని మర్రిపాడు జడ్పీటీసీ సభ్యులు మల్లు సుధాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం నూతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ ఏడు స్థాయి సంఘ సమావేశాలు జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రణాళిక ఆర్థిక విషయాలకు సంబంధించి జరిగిన 1వ స్థాయి సంఘం పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి జరిగిన సమీక్షా సమావేశంలో సుధాకర్ రెడ్డి మాట్లాడారు. ఈ రోడ్లపై నడిచే పరిస్థితి లేదని అధ్వానంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ రోడ్డుకు వెట్ మిక్స్ అయినా వేయాలని పంచాయతీరాజ్ అధికారులను కోరారు. కొండాపురం జడ్పిటిసి వెంకటరావు, కలువాయి జడ్పిటిసి అనిల్ కుమార్ రెడ్డి పలు సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్య శాఖతో జరిగిన సమీక్షా సమావేశంలో కో-ఆప్షన్ సభ్యులు తాజుద్దీన్ మాట్లాడుతూ.. ఉదయగిరి ప్రాంతంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉంటుందని అన్నారు. దీంతో తాగునీటికి సంబంధించి ఏ



పథకం వచ్చినా ముందుగా ఉదయగిరి ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ విజయభాస్కర్‌ను కోరారు. పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈలు కోటేశ్వరరావు, విజయ భాస్కర్‌లు వారి శాఖలకు సంబంధించి జరిగిన జరుగుతున్న పనుల వివరాలను తెలిపారు. జడ్పీ సీఈవో ఎల్.శ్రీధర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ డీపీఓ వసుమతిలు మాట్లాడారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ లక్ష్మీ ప్రసన్న, డిప్యూటీ సీఈవో మోహన్‌రావు, విద్యుత్ శాఖ ఎస్ఈ రాఘువేంద్ర, అధికారులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి అమ్మవారి కాత్యాయని వ్రతం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు మంగళవారం అమ్మవారికి అనివెట్టి మండపం నందు ప్రత్యేకంగా ప్రత్యేకపూల అలంకారం చేసి కాత్యాయని వ్రతం చేయుడం జరిగింది. స్త్రీలు సౌభాగ్యం కొరకు, ఆయు రారోగ్యాల కొరకు, అన్యోన్య దాంపత్యం కొరకు ఈ యొక్క కాత్యాయని వ్రతంను చేయవచ్చునని అర్చకులు తెలిపారు. ప్రముఖ సినీ హిరో ప్రభాస్ పెద్దమ్మ అయిన కీ.శే. కృష్ణంరాజు సతీమణి ఉప్పలపాటి శ్యామలాదేవి, శ్రీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపి అనంతరం కాత్యాయని వ్రతంలో పాల్గొన్నారు. ఆలయ ఉప ప్రధాన అర్చకులు, అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణలో జరిగాయి.

# మహిళల ఆర్థిక, సామాజిక శక్తివంతతకు కూటమి ప్రాధాన్యం : ఎమ్మెల్యే సోమిరెడ్డి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలంలో నిర్వహించిన చేతన 4.0 ర్యాలీలో మహిళల సాధికారతపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అనంతరం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళల మగ్గం వర్క్ శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్న వేళ, వారికి భద్రత, అవగాహన కల్పించే జెండర్ రిసోర్స్ సెంటర్లు ఎంతో ముఖ్యమని అన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు న్యాయం పొందేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధానాలపై మహిళలకు స్పష్టతను ఇవి అందిస్తాయని చెప్పారు. మహిళల విద్య, సాధికారత సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న భరోసాను ఆయన వివరించారు. 1,155 పొదుపు లక్ష్మి గ్రూపులకు రూ.145.97 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీనిధి ద్వారా రూ.22.60 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. 61,042 మంది మహిళలు పొదుపు గ్రూపుల్లో సభ్యులుగా ఉండటం సంతోషకరమన్నారు. కుటుంబాల ఆర్థిక స్థిరత్వానికి మహిళలే ప్రాముఖ్యం కలిగినవారని, అందుకే ప్రభుత్వం ప్రతి రంగంలోనూ వారికి బలంగా అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఎస్‌యూ రిజిస్టర్ సునీత, పీఏసీఎస్ చైర్మన్ రావూరు రాధాకృష్ణ నాయుడు, మండల అధ్యక్షుడు కట్టంరెడ్డి రాధాకృష్ణారెడ్డి, జనసేన నాయకుడు బొబ్బేపల్లి సురేష్ నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచమీ తీర్థం సందర్భంగా అమ్మవారికి సారె అందజేత

- సారెను అందించిన టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఈఓ అనిల్ సింఘాల్ తదితరులు
- కార్యక్రమంలో పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే, బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన మంగళవారం పంచమితీర్థం ఉత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయం నుంచి సారె తిరుచానూరు పద్మావతి అమ్మవారికి చేరింది. మంగళవారం టీటీడీ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ అనిల్ సింఘాల్ తదితరులు ఉదయం అమ్మవారికి సారెను అందజేశారు. కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే, బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. ప్రతి ఏటా పంచమి తీర్థం రోజున





తిరుమల నుంచి సారెను తీసుకెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజల అనం తరం పసుపు, కుంకుమ, ప్రసాదాలు, తులసిమాల, వస్త్రాలు, ఆభరణాలతో కూడిన సారెను గజాలపై ఆలయ నాలుగు మాడ వీధులగుండా ఊరేగించి అనంతరం కాలినడకన తిరుమల నుంచి తిరుపతిలోని అలిపిరి వద్దకు తీసుకువచ్చారు. అక్కడి నుండి కోమలమ్మ సత్రం, తిరుచానూరు పసుపు మండపం మీదుగా పద్మపుష్కరిణి వద్ద అమ్మవారికి సారె సమర్పించారు.